

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

ఆదివారం 29 జూన్ 2025 5 పేజీలు




## తప్పుకునోడికి

# తవ్వుకున్నంత..

- యథేచ్ఛగా అక్రమ మొరం తవ్వకాలు..
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి




2లో



**సూర్య, భీమ్‌గల్**

అనుమతులు లేకుండా అడ్డగోలుగా మొరం తవ్వకాల అక్రమ దందా మండలంలో సాగుతుంది.జేసిబిలు ఉపయోగించి తవ్వకాలు చేపడుతూ అక్రమార్కులు రూ.లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ భూముల్లో ,చెరువుల్లో మొరం తవ్వకాలు చేపట్టి టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా వెంచర్లు, రహదారులు, ఇతర నిర్మాణాలకు వినియోగిస్తున్నారు. రాత్రివేళల్లో సైతం తవ్వకాలు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలున్నాయి.

## "వన మహోత్సవం" లక్ష్య సాధనకు

# సమిష్టిగా కృషి చేయాలి

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

- ఇందిరమ్మ ఇళ్లు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ఎల్.ఆర్.ఎస్ పై సమీక్ష

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

వన మహోత్సవంలో భాగంగా నిర్దేశిత గడువు లోపు లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటేలా సమగ్ర ప్రణాళికతో సమాయత్తం కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికా రులను ఆదేశించారు. నాటిన మొక్కలు సంరక్షించబడేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. వన మహోత్సవం లక్ష్య సాధనకు ఆయా శాఖలు సమిష్టిగా కృషి చేయాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ వన మహోత్సవం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలు, ఎల్.ఆర్.ఎస్ (మిగతా 2లో)



## వ్యవసాయ రంగానికి

# ఇందూర్ కేంద్రబిందువు కాబోతుంది

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఇందూర్ పసుపు రైతుల దశబ్దల చిరకాల కోరిక పసుపుబోర్డును పట్టువదలని విక్రమార్కుడిల ఎంపీ ధర్మపురి అరవింద్ సాధించడం జరిగిందన్నారు. ఎంపీగా గెలిపిస్తే పసుపు బోర్డు తెస్తా అని బాండ్ రాసిస్తే ప్రతిపక్షాలు అవహేళన చేసాయని కానీ ధర్మపురి అరవింద్ పసుపు బోర్డు సాధించడమే కాకుండా ఈ జిల్లా రైతు బిడ్డను చైర్మన్ చేసిన ఘనత మన ఎంపీకి దక్కుతుంది అన్నారు. పసుపు బోర్డు కేంద్రం ప్రకటించడం ఈ జిల్లా రైతు బిడ్డను చైర్మన్ చేయడం ఓర్వలేని ప్రతిపక్షాలు విషం చీమ్ముతూనే ఉన్నా యని అన్నారు. ఇందూర్ కేంద్రంగా ఏర్పాటు చేసే పసుపు బోర్డు కార్యాలయం కారణంగా ఇందూర్ వ్యవసాయ రంగానికి కేంద్ర బిందువుగా మారుతుందని అన్నారు.పసుపు బోర్డు ప్రకటించాక కార్యాలయం లేదని ప్రతిపక్షాలు(మిగతా 2లో)





## మెనూ ప్రకారం

# మధ్యాహ్న భోజనం అందించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో తరగతి గదులను పరిశీలించి పదవ తరగతి విద్యార్థులకు కాసేపు గణితం బోధించారు. విద్యార్థులచే బోర్డు మీద లెక్కలు చేయించారు. పదవ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించేలా ప్రతి విద్యార్థి ప్రత్యేక దృష్టి సాధించి కష్టపడి చదవాలని సూచించారు. పాఠశాల మైదానం పరిశీలించి శారీరకంగా మానసికంగా, ఆరోగ్యంగా ఎదిగేందుకు చదువుతోపాటు ప్రతి విద్యార్థి క్రీడలలో తప్పక పాల్గొనాలని సూచించారు. ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి ప్రధానోపాధ్యాయులు & ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది (మిగతా 2లో)

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాక సందర్భంగా

# భారీ బందోబస్తు ఏర్పాటు..

- పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఆదివారం కేంద్ర హోంశాఖ మంత్రుల పర్యటన సందర్భంగా కేంద్ర బలగాల సమన్వయంతో ఆక్టోపస్, గ్రేహౌండ్స్, స్నైపర్ టీమ్స్,లతో భారీ బందోబస్తు ఏర్పాటు పటిష్టమైన నిఘా వ్యవస్థ, బైనాక్యూలర్‌తో అణుక్షణం పర్యవేక్షన చేస్తు న్నామని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు. ఈ సందర్భంగా కేంద్ర బలగాలతో సమన్వయం చేసుకుంటు రాష్ట్రంలోని ప్రత్యేక బలగాలయినటువంటి 2 ఆక్టోపస్ టీమ్‌లు, గ్రేహౌండ్స్ టీమ్లు, స్నైపర్ టీమ్స్‌లతో పాటు, నిజామాబాద్ జిల్లాలోని స్పెషల్ పార్టీలు టీమ్స్, బి.డి టీమ్స్, డాగ్ స్క్వాడ్స్ లతో బస్టాండ్స్, రైల్వే స్టేషన్స్ కల్వర్టులు రోడ్లు మొదలగు ప్రదేశాలలో చెక్ చేసి ఏరియా డావినేషన్ చేయడం జరిగింది. గత వారం రోజుల నుండి అన్ని హొటల్స్, రెస్టారెంటులు, రిసార్ట్లను తనిఖీలు నిర్వహించి, ముఖ్య అతిది పర్యటించే ప్రాతంలోని అన్ని చోట్ల ఇండ్లను తనిఖీలు నిర్వహించడం జరిగింది. అన్ని శాఖలతో సమన్వయం చేస్తు, 10 కి.మీ వరకు పూర్తిగా పోలీసులు తమ ఆధీనంలోనికి తీసుకోవడం జరిగింది. అన్ని రకాల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. చుట్టు ప్రక్కల ప్రతీ ఇంట్లో ఎవ్వరిని కొత్తవారిని రానివ్వవద్దని

(మిగతా 2లో)

# తవ్వుకునోడికి తవ్వుకున్నంత...

**సూర్య, భీమ్‌గల్**

నిన్న సిద్ధపల్లి గ్రామంలోని జేసీబితో మొరం తవ్వకాలు చేపడుతుండగా రెవిన్యూ అధికారులు పట్టుకున్నారు. అనంతరం జెసిబిని సీజ్ చేసి మైనింగ్ శాఖ కి అప్పగించినట్లు సమాచారం.

**యథేచ్ఛగా అక్రమ మొరం తవ్వకాలు..**

కొన్ని నెలల నుంచి అక్రమార్కులు మొరం,మట్టి తరలించే ప్రక్రియ పంథాను మార్చుకున్నారు. పగటి వేళ కాకుండా రాత్రివేళల్లో మాత్రమే తవ్వకాలు చేపడుతున్నారు. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు జేసీబీ సహాయంతో టిప్పర్లలో మొరం,మట్టి జోరుగా రవాణా చేస్తున్నారని మండలంలోని పలు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మైనింగ్, రెవెన్యూ, పోలీసు



శాఖల అధికారులను మచ్చిక చేసుకుని అడ్డుఅదుపు లేకుండా మొరం దందా చేస్తున్నారనీ ఆరోపణలను వినిపిస్తున్నాయి. మొరం,మట్టి అక్రమ రవాణాపై సంబంధిత శాఖల అధికారులు కూడా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఇదంతా స్థానిక నాయకుల అండదండలతోనే అక్రమార్కులు విచ్చలవిడిగా మొరం తవ్వకాలు చేస్తున్నరాని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**- అక్రమ తవ్వకాలు చేపడితే చర్యలు: తహసీల్దార్ షబ్బీర్**



అక్రమ మొరం తవ్వకాలపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం. అసైన్డ్ భూములు, చెరువు శిఖంల నుంచి మొరం తీయడం చట్టరీత్యా నేరం. ఒకవేళ అలా తరలిస్తే దాడులు నిర్వహించి వాహనాలు సీజ్ చేసి సంబంధిత వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

# "వన మహోత్సవం" లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేయాలి

*(మొదటి పేజి తరువాయి)*

అనుమతుల మంజూరు అంశాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వైద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష జరిపారు. గత సంవత్సరం వన మహోత్సవం లో భాగంగా నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. నాటిన వాటిలో ఎన్ని మొక్కలు బ్రతికాయి, ఎన్ని చనిపోయాయి అన్నది పరిశీలించి, చనిపోయిన వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. మొక్కలు నాటిన ప్రతి చోట వివరాలతో కూడిన నేమ్ బోర్డు ఉండాలన్నారు. ప్రస్తుత సీజన్ లో మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారిస్తూ, ఎస్టిమేట్ లు జనరేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొక్కల పంపిణీ కోసం నర్సరీలను సిద్ధం చేస్తూ, వాటిని నాటేందుకు నిర్దేశిత ప్రదేశాలలో గుంతలు తవ్వించాలని అన్నారు. నాటిన ప్రతి మొక్క బ్రతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ లలో మొక్కలు నాటే కార్యక్రమాలలో విద్యార్థులను భాగస్వాములు చేస్తూ, ప్రజాప్రతినిధులను ఆహ్వానించి అట్టహాసంగా వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. నిర్ణీత గడువు లోపు నూటికి నూరు శాతం మొక్కలు నాటే లక్ష్యం పూర్తి కావాలని అన్నారు.

**- ఫ్రై డే - డ్రై డే ప్రతి చోట అమలయ్యేలా చూడాలి**

కాగా, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలలో భాగంగా పరిసరాల పరిశుభ్రత కోసం జిల్లా వ్యాప్తంగా అన్ని నివాస ప్రాంతాలు, వ్యాపార వాణిజ్య సముదాయాలలో ఫ్రై డే – డ్రై డే కార్యక్రమం తప్పనిసరిగా అమలయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. దోమల నివారణ కోసం ప్రతి ఆవాసంలో తప్పనిసరిగా ఫాగింగ్ జరిపించాలన్నారు. మురికి నీటి గుంతలలో ఆయిల్ బాల్స్, మంచినీటి వనరులతో కూడిన వాటిలో గంబూషియా చేప పిల్లలను వదలాలని సూచించారు. డెంగ్యూ మలేరియా విష జ్వరాలు వంటివి ప్రబలకుండా ముందస్తుగానే అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడైనా పాజిటివ్ కేసులు నమోదైతే, పరిసర ప్రాంతాలలో తప్పనిసరిగా నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ మేరకు నియంత్రణ చర్యలు చేపట్టారా లేదా అన్నది సూపర్వైజరీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని కలెక్టర్ సూచించారు. రాపిడ్ రెస్పాన్స్ బృందాలు తక్షణమే స్పందించేలా చూడాలన్నారు. కాగా, ప్లాట్ల (ఇంటి స్థలాల) క్రమబద్ధీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన క్రమబద్ధీకరణ పత్రాలు అందించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఈ నెలాఖరు వరకు ఎల్.ఆర్.ఎస్ రాయితీ అమలులో ఉన్నందున, అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుపుతూ లబ్ధిదారులను ప్రోత్సహించాలని అన్నారు. మంజూరీలు పొందిన లబ్ధిదారులందరూ వెంటనే పనులు ప్రారంభించేలా తగిన తోడ్పాటు అందించాలని సూచించారు. వారం రోజులలో ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ అధికారి నివర్తి, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డీసీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీలను నిర్వీర్యం చేసిన తెరాస ప్రభుత్వం

## - బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ వెల్లడి

**సూర్య, మోర్తాడ్**

రైతులకు మేలు చేయాల్సిన సహకార సంఘాలను గతంలో అధికారంలో ఉన్న తెరాస ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని, దానివల్ల రైతులు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ని స్థానిక ప్రజా నిలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గత ప్రభుత్వ వ్యవహార శైలిపై విరుచుకుపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కడ్తా పేరుతో రైతులను దోపిడీ చేసి డబ్బులు పంచుకున్నారని ఆరోపించారు. పది సంవత్సరాల పాటు కడ్తా పేరుతో రైతులను దోచుకొని, దాచుకుని, ఇప్పుడు ఏమీ తెలియని సుద్దపూసల్ల ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గం లోని సొసైటీలు సహకార బ్యాంకుకు పెద్ద మొత్తంలో బకాయిలు ఉన్నాయని, ఆ బకాయిలను ప్రశాంత్ రెడ్డి కట్టించాలని, డిమాండ్ చేశారు.సహకార బ్యాంకుకు సొసైటీలు బకాయిలు ఉండడం ద్వారా ఇప్పుడు ఎరువుల కోసం డబ్బులు కట్టించినా ఆ పాత బకాయిలనే



సొసైటీలలో అక్రమాలు జరిగాయన్నదానికి ఇది నిదర్శనమని తెలిపారు. ఎవరో చెబితే విచారణ జరగదని 2/3 మెజారిటీ సభ్యులు లేదా 20 శాతం మంది విచారణ జరపాలని, కోరితేనే విచారణ జరుగుతుందని తెలిపారు. సంవత్సరాల తరబడి జరిగిన దోపిడీ వల్ల సహకార సంఘాల పై ప్రజలకు నమ్మకం పోయిందని, ఇప్పుడు రైతులే

బ్యాంకు కట్ చేసుకుంటుందని దీనంతటికీ బాధ్యత ప్రశాంత్ రెడ్డిదేనని అన్నారు. ప్రభుత్వం కావలసినంత ఎరువులను సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉందని, దాదాపు 13000 టన్నుల యూరియా నిజామాబాద్ లోని గోదాములలో సరఫరాకు సిద్ధంగా ఉందని, సొసైటీలు బకాయిలు ఉన్నందున నిబంధనల ప్రకారం సహకార సంఘాలకు కావాల్సినంత ఎరువులు రావడంలేదని, ఆయన అన్నారు. నిజామాబాద్ జిల్లాలో 9 సొసైటీలపై విచారణ జరుగుతుంటే బాల్కొండ నియోజకవర్గం లోనే ఎనిమిది సొసైటీలు ఉన్నాయని, ఇది చాలా సిగ్గుచేటని అన్నారు. ప్రశాంత్ రెడ్డి హయంలో పెద్ద ఎత్తున నడుంబిగించి తమ తమ సొసైటీల పరిధిలో బకాయిలు ఉన్న డబ్బులను యాజమాన్యాలను ఒత్తిడి చేసి కట్టించాలని అన్నారు. రైతులు ప్రేక్షక పాత్ర వహిస్తే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని, 10 సంవత్సరాల దోపిడీని కక్కించాలని ఆయన కోరారు. రైతులు ముందుకు వస్తేనే ప్రాథమిక సహకార సంఘాలు పునర్వైభవాన్ని పొందుతాయన్నారు. రైతులు నడుం బిగించి సహకార సంఘాలను కాపాడుకోవాలని సునీల్ కోరారు. ఈ సమావేశంలోఅన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాక సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు..

*(మొదటి పేజి తరువాయి)*

తెలియజేయడం జరిగింది. అనుమానస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనపడితే వెంటనే డయల్ 100 లేదా మీ స్థానిక పోలీసులకు సమాచారం అందించగలరు. ఈ నేపధ్యంలో లిఆదిలాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, నిర్మల్, మెదక్ ,సిద్దిపేట్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల నుండి పోలీస్ సిబ్బంది మరియు టి.ఎస్.ఎస్.పి బెటాలియన్ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహణ కోసం దాదాపు 1300 మందితో ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ పర్యటన సందర్భంగా మొదటి నుండి చివరి వరకు దారి పొడువున " సి.సి కెమెరాలు, డ్రోన్ కెమెరాలు ఏర్పాట్లు, బైనాక్యూలర్లతో పర్యవేక్షణ, పాత నేరస్తులపై నిఘా పటిష్ట పర్చడం జరిగింది. కావున ప్రజలందరూ ట్రాఫిక్ సిబ్బందికి మరియు బందోబస్తులో ఉన్నటువంటి పోలీస్ సిబ్బందికి సహకరించగలరులి.

# మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి.

*(మొదటి పేజి తరువాయి)*

సమయపాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలని సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని, అలాగే సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాఠశాల పరిసర ప్రాంతాలను, టాయిలెట్స్ కూడా శుభ్రంగా ఉంచాలని తెలిపారు. అలాగే పాఠశాలలోని అందరి విద్యా ర్థులు స్కూల్ యూనిఫామ్ ధరించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తదితరులు ఉన్నారు. ల

# వ్యవసాయ రంగానికి ఇందూర్ కేంద్రబిందువు కాబోతుంది

*(మొదటి పేజి తరువాయి)*

అవహేళన చేసాయని ప్రతిపక్షాల కళ్ళు చెదిరిపోయేల కేంద్ర హోంశాఖ మంత్రివర్యులు, రాజకీయ చాణిక్యులు పసుపుబోర్డ్ ఇందూర్ కి రావడంలో కీలక పాత్ర పోషించిన అమిత్ షా గారి చేతుల మీదుగా ఈ నెల 29 ఆదివారం రోజు మన ఇందూర్ జిల్లా కేంద్రంలో పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం చేయడటం జరుగుతుందన్నారు.అనంతరం మధ్యాహ్నం 1 గంటలకు పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రైతు మహా సమ్మేళన కార్యక్రమం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది కాబట్టి ఇందూర్ జిల్లా ప్రజలందరు ముఖ్యంగా రైతు సంక్షేమన్ని కోరుకునే ప్రతి ఒక్కరు సభలో పెద్దఎత్తున పాల్గొన్ని విజయవంతం చేయగలరని కోరారు.

# మోపాల్ మండలం లో రూరల్ యం యల్ ఏ పలు శంకుస్థాపనలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మోపాల్ మండలంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల, కంజరలో ఈరోజు పి ఎం శ్రీ లో భాగంగా 13.50 లక్షల అంచనా విలువతో నిర్మించబడేటువంటి సైన్స్ ల్యాబ్ నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి విచ్చేసి శంకుస్థాపన గావించడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన సందర్భంలో ఉన్నత విద్యలో భాగంగా నిర్మించబడుతున్నటువంటి ఈ సైన్స్ ల్యాబ్ ను విద్యార్థులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థులు కోరినటువంటి మంచినీటి వసతికై ఆర్వో వాటర్ ప్లాంట్ యొక్క నిర్మాణ కార్యక్రమాలు వెంటనే చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అదనపు మరుగుదొడ్ల నిర్మాణం గురించి కూడా చర్చించడం జరిగింది. విద్యార్థులతో పాఠశాలలో ఉన్నటువంటి సౌకర్యాల గురించి ముచ్చటించి చక్కని ఆహ్లాదకరమైన వాతావరణం మరియు సౌకర్యాలు చూసి ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ సిబ్బందినీ అభినందించడం జరిగింది. పీఎం శ్రీ లో భాగంగా తమ పాఠశాలలో సైన్స్ లాబ్ మరియు అదనపు మరుగుదొడ్ల నిర్మాణం కార్యక్రమం చేపడుతున్నందుకు ప్రిన్సిపాల్ జి విజయ లలిత హర్షం వ్యక్తం చేశారు. తమ విద్యార్థుల యొక్క సర్వతోముఖాభివృద్ధికి ఈ ల్యాబ్ ఎంత దోహదపడుతుందనీ పత్రికాముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జెమ్ సింగ్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాఠశాల ఎస్ వి పి రూపాని, జే వి పి సునీత,ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## BRS పార్టీ ప్రమాదబీమా చెక్కు అందజేసిన బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం కె ముజీబుద్దిన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

BRS పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, BRS వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, కార్యకర్తల కోరకు ( LIC ) ప్రమాదబీమా పాలసీ కట్టడం ద్వారా ప్రమాదంలో మరణించిన వర్ని మండలం జాకోరా గ్రామంలో ప్రమాద వశత్తు మరణించిన BRS కార్యకర్త కుటుంబా నికి 2,లక్షల ప్రమాద బీమా చెక్కును ఉమ్మడి నిజామాబాద్ జిల్లా BRS పార్టీ బాద్యులు మాజీ మంత్రి బాల్కొండ శాసన సభ్యులు వేముల ప్రశాం త్ రెడ్డి అదేశాల మేరకు చెక్కు ఇవ్వడం జరిగిం ది పార్టీ ఎల్లప్పుడూ మీ కుటుంబానికి అండగా ఉంటుంది అని ధైర్యాన్ని కల్పించిన అనంతరం కీ.శే ఏందుగుల దత్తు బార్య ఏందుగుల లక్ష్మి కి చెక్కు అందజేసిన BRS పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు MK ముజిబొద్దిన్ ఈ కార్యక్తమంలో బాన్సువాడ మునిసిపల్ వైస్ చైర్మన్ జుబేర్,వర్ని మాజీ కో ఆప్షన్ సభ్యులు ఏజాజ్ కామారెడ్డి మున్సిపల్



మాజీ కౌన్సిలర్లు హాఫీజ్ బెగ్. గెరిగం టి లక్ష్మినారాయణ, జాకోరా గ్రామ అధ్యక్షులు గైని లక్మన్ నాయకులు ఆసీఫ్,జీషన్,ఫహీమ్ ఆనంద్ గౌడ్ ప్రవీణ్ యాదవ్, ఉస్మాన్, మధు, మహేందర్ రెడ్డిసాయితేజ,సతీష్,సంతోష్, జాకోరా గ్రామ BRS నాయకులు పాల్గొనడం జరిగింది BRS పార్టీ ప్రమాదబీమా చెక్కు అందజేత BRS పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, BRS వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కార్యకర్తల కోరకు (LIC) ప్రమాదబీమా పాలసీ కట్టడం ద్వారా ప్రమాదంలో మరణించిన వర్ని మండలం జాకోరా గ్రామంలో ప్రమాదవశత్తు మరణించిన BRS కార్యకర్త కుటుంబానికి 2,లక్షల ప్రమాద బీమా చెక్కును ఉమ్మడి నిజామాబాద్ జిల్లా BRS పార్టీ బాద్యులు మాజీ మంత్రి బాల్కొండ శాసన సభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి అదేశాల మేరకు చెక్కు ఇవ్వడం జరిగింది ,పార్టీ ఎల్లప్పుడూ మీ కుటుంబానికి అండగా ఉంటుం ది అని ధైర్యాన్ని కల్పించిన అనంతరం కీ.శే ఏందుగుల దత్తు బార్య ఏందుగుల లక్ష్మి గారికి చెక్కు అందజేసిన BRS పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు MK ముజిబొద్దిన్ ఈ కార్యక్తమంలో బాన్సువాడ మునిసిపల్ వైస్ చైర్మన్ జుబేర్‌లి,వర్ని మాజీ కో ఆప్షన్ సభ్యులు ఏజాజ్ కామారెడ్డి మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు హాఫీజ్ బెగ్. గెరిగంటి లక్ష్మినారాయణ, జాకోరా గ్రామ అధ్యక్షులు గైని లక్మన్, నాయకులు ఆసీఫ్, జీషన్,ఫహీమ్, ఆనంద్ గౌడ్ ప్రవీణ్ యాదవ్, ఉస్మాన్, మధు, మహేందర్ రెడ్డి, సాయితేజ,సతీష్,సంతోష్, జాకోరా గ్రామ BRS నాయకులు పాల్గొనడం జరిగింది.

## జర్నలిస్ట్ విఠల్ వ్యాస్ వర్ధంతి సందర్బంగా రక్త దాన శిబిరం

**సూర్య ఇందూర్**

జమాల్పూర్ విఠల్ వ్యాస్ మెమోరియల్ సొసైటీ ఆద్వర్యంలో శనివారం దివంగత జర్నలిస్టు విఠల్ వ్యాస్ ఐదవ వర్ధంతి సందర్భంగా నిజామాబాదు రెడ్ క్రాస్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి అతిధులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ బొద్దుల రాజేంద్రప్రసాద్ ,డాక్టర్ దన్ పాల్ వినయ్, డాక్టర్ సందీప్ రావ్ హాజరై మాట్లాడుతూ రక్తదానం ఆవశ్యకతను వివరిం చారు. రక్తదానం పట్ల ఉన్న అపోహలను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు..ఆరోగ్య వంతులైన ప్రతి ఒక్కరూ మూడు నెలలకోసారి రక్తదానం చేయవచ్చని వారు పేర్కొన్నారు..రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు




రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్న జమాల్పూర్ విఠల్ వ్యాస్ మెమోరియల్ సొసైటీ నిర్వాహకులను వారు అభినందించారు..ఈ సందర్భంగా 19 మంది రక్తదానం చేశారు.. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ జమాల్పూర్ రాజశేఖర్ ,ఆర్ అండ్ బి విశ్రాంత ఈఈ శ్రీమన్నారాయణ,రెడ్ క్రాస్ చైర్మెన్ బుస్స ఆంజనేయులు,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి.రాజేష్,జేసిఐ అలుమ్ని వైస్ చైర్మెన్ జిల్కర్ విజయానంద్, నిజామాబాదు ప్రెస్ క్లబ్ కార్య దర్శి బైరశేఖర్,టియూడబ్ల్యూజె ఐజెయు జాతీ య కౌన్సిల్ సభ్యులు చింతల గంగాదాస్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎడ్ల సంజీవ్, అర్వింద్ బాలాజీ, టీయూడబ్ల్యూజె 143 సంఘం జిల్లా పూర్వాధ్యక్షుడు పంచరెడ్డి శ్రీకాంత్,ప్రధాన కార్య దర్శి వాగ్మారే సుభాష్, విఠల్ వ్యాస్ మెమోరియ ల్ సొసైటీ కోశాధికారి, జమాల్పూర్, ఈశ్వర్, ఉపాధ్యక్షులు డాక్టర్ కీర్తి,గోస్కెవార్ సాయి ప్రసాద్,అడిశెర్ల మధుసూ దన్,ఇంజమూరి మధు,సలహాదారులు ఏఎస్ సాంబయ్య,ఆశ నారాయణ,దయాకర్ గౌడ్, గోవిందరాజు,డాక్టర్ సందీప్, కార్యవర్గ సభ్యులు గౌతం,సంజీవ్, ఆనంద్ ,సందీప్ రాజా, రాహుల్,జర్నలిస్టులు కర్క రమేశ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## సమాఖ్య కార్యాలయంలో 98వ ఈసీ సమావేశం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో 98వ ఈసీ సమావేశం శనివారం జరీగిఒది. ఈ సమావేశంలో మండలానికి చెందిన చిన్న సంఘాల పనితీరు, గ్రామ సంఘాల ప్రగతి, వారి సక్రమ నిర్వహణ, వాటి వల్ల మహిళలకు కలుగుతున్న లాభాలపై సమీక్ష నిర్వహించబడింది. సభ్యులతో నేరుగా చర్చించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు లింకేజి, రుణాల మంజూరులో ఉన్న పురోగతిని, అలాగే శ్రీనిధి ద్వారా లక్ష్యంగా నిర్దేశించిన ఆర్థిక ప్రణాళికలపై వివరాలు వెల్లడించారు.అంతేకాకుండా స్కూల్ పిల్లల కోసం రెండో విడత యూనిఫామ్ పంపిణీ, ఆసరా పింఛన్లకు సంబంధించి నిర్వహించనున్న సదరం క్యాంపు ఏర్పాట్లు, ఎంటర్‌ప్రైజ్ యూనిట్ల స్థాపన గురించి సభ్యులకు వివరించారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను పొందేలా గ్రామ స్థాయిలో చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో గౌరవనీయులైన డిపిఎంలు రవీందర్ రావు, రమేష్ బాబు, సురేష్, ఏపీఎం రాజేందర్, ఏపీఎం సాయిలు, క్లస్టర్ కోఆర్డినేటర్లు సాయిలు, బాగయ్య, స్వామి, అకౌంటెంట్ ప్రశాంతి, మండల సమైక్య అధ్యక్షురాలు సుతారి లక్ష్మి పాల్గొన్నారు.

## డిఎస్ విగ్రహా ఆవిష్కరణకు ఏర్పాట్లు పూర్తి

**సూర్య ఇందూర్**



జాతీయ పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభానికి కేంద్రమంత్రి అమిత్ షా రానున్న నేపథ్యంలో జిల్లాలో విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం.. కంఠేశ్వర్ బైపాస్ వద్ద డీఎస్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశారు.

## ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలి

**-ఏవో నవ్య**

**సూర్య నిజాంసాగర్**



రైతులు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలని మహమ్మద్ నగర్ మండల వ్యవసాయ శాఖ అధికారి ని నవ్య అన్నారు.శనివారం మహమ్మద్ నగర్ మండలంలోని నర్వ గ్రామంలో ఆయిల్ ఫామ్ పంట సాగు పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో పాల్గొ న్న ఏవో నవ్య మాట్లాడుతూ రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కలను, డ్రిప్ ను ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తుందన్నారు.ఒక ఎకరం విస్తీర్ణంలో 50 మొక్కలు నాటాలన్నారు. మొక్కకు మొక్కకు మధ్య 9 మీటర్ల గ్యాప్ ఉంటుందన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కల మధ్యలో ఇతర పంటలు వేసుకోవచ్చు అన్నారు. ఒక ఎకరానికి సంవత్సరానికి 4200 రూపాయలను ప్రభుత్వం రైతులకు ఇస్తుందన్నారు. ఈ సంవత్సరం ఆయిల్ ఫామ్ మొక్కలను నాటితే నాలుగు సంవత్సరాల తరువాత పంట చేతికి వస్తుందన్నారు.ఒకసారి నాటిన మొక్క లు 30 సంవత్సరాల వరకు ఉంటాయన్నారు.నాలుగు సంవత్సరాల తరువా త నెల నెల పంట చేతికి వస్తుందన్నారు. ఆయిల్ ఫామ్ సాగు రైతులకు లాభదాయకమైన పంట అన్నారు.ఈ సమావేశంలొ ఆమెతోపాటు ఉద్యాన అధికారి సుమన్, ఏఈఓ మధుసూదనరావు, ఫీల్డ్ ఆఫీసర్ హమీద్, గున్కుల్ సొసైటీ ఉపాధ్యక్షులు గొట్టం నర్సింలు, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ గౌడ్, హిందుస్థాన్ యూనిలీవర్ మేనేజర్ లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

**- రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి**

**సూర్య - మోపాల్**

మోపాల్ మండలంలోని కంజర, కులాస్ పూర్, చిన్నపూర్, బాడ్సి, గ్రామాల్లో రూ. 2కోట్ల విలువైన పలు అభివృద్ధి పనునులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపాతిరెడ్డి,శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, చేసినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్, కుటుంబం అవినీతి కేసుల్లో ఇరుక్కుపోయిందని, అప్పటి ఎమ్మెల్యే ఆర్టీసీ చైర్మన్ గా పనిచేసిన బాజిరెడ్డి గోవర్ధన్ బస్సులను అమ్మేశరని ఆరోపిం చారు. తమ ప్రభుత్వం మాత్రం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిదన్నారు. రాష్ట్ర ప్రగతిని కాంగ్రెస్ పునరుద్దరిస్తుందని పేర్కన్నారు. ప్రాణహిత, చేవెళ్ల, కాళేశ్వరం ప్రజెక్ట్ పనులకు కాంగ్రెస్ సర్కార్ గతం లోనే 90 శాతం పూర్తి చేసిన భారస హయంలో పూర్తి చేసి నీరు ఇవ్వలేకపో యారని విమర్శించారు. పాత డిజైన్ ప్రకారం నిర్మాణం జరిగేలా త్వరలో జీవో వస్తుందని చెప్పారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కంజర బాలికల గురుకుల పాఠశాలలో రూ. 18 లక్షలతో సైన్స్ ల్యాబ్ నిర్మాణం, పత్యేక మరమ్మతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ ఛైర్మెన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ చెంద్రశేఖర్ గౌడ్, సొసైటీ ఛైర్మెన్ మోహన్ రెడ్డి, ఎన్డీసీసీబీ డైరెక్టర్ గోరకంటి లింగన్న, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజయలలిత, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజేశ్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలి

**-మండల విద్యాధికారి షౌకత్ అలీ**

**సూర్యలింగంపేట్**



విద్యార్థుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని మండల విద్యాధికారి షౌకత్ అలీ ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా విద్యాధికారి సూచనల మేరకు శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు ఆన్లైన్ వరకు షాపు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల నమోదు యుడైస్ ప్లస్ లో ఆన్లైన్ చేయాలని తెలిపారు.విద్యార్థుల సంఖ్య ఆధారంగా విద్యార్థుల పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ వర్క్ బుక్స్, మధ్యాహ్న భోజనం బిల్స్,పాఠశాల నిధులు వివరాలన్నిటిని ఎప్పటి కప్పుడు ఆన్లైన్లో అప్డేట్ చేయాలని పేర్కొన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు డిఎస్ ఎఫ్ఆర్ఎస్ యాప్ లో అటెండెన్స్ తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు,ఎమ్మార్సీ సిబ్బంది, ఎంఐఎస్,కోఆర్డినేటర్ స్వప్న,కంప్యూటర్ ఆపరేటర్ రాజు,సిఆర్పిలు పడమటి రాజు గంగాధర్ సత్యనారాయణ విజయ్ సంఘ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 30నఉద్యమకారుల శాంతియుత దీక్ష

**సూర్య -బాన్సువాడ రూరల్**



తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రభుత్వం ఉద్యమకారుల ఇచ్చినహామీలను వెంటనే అమలు చేయాలని ఈనెల30వతేదీన33 జిల్లాలలో, మండల కేంద్రాలలో శాంతి యుత దీక్షచేపడుతున్నట్లు ఉద్యమకారుల కామారెడ్డి జిల్లా కన్వీనర్ ఉడుత గంగాధర్ గుప్తా తెలిపారు. ఆరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు దీక్షలుకొనసాగుతాయిఅన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పోరాటాలు చేసిన ఉద్యమనాయకులు పాల్గొని దీక్షలను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంకోసం పోరాటాలు చేసిన నిజమైన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి 250 గజాల ఇంటి స్థలం, నెలవారి పెన్షన్,ఉచిత బస్సు పాస్,హెల్తకార్డులుకల్పించాలన్నారు. ప్రభుత్వం కల్పించే వాటిలో 20% రిజర్వేషన్ తో పాటు,మన ఆశయాలు, హక్కుల కోసం ఏకతాటిపైకివచ్చిసాధించుకుందాం అన్నారు.ఒక రోజు దీక్షలో అందరు సమయ పాలన పాటించి, ఐక్యతను చాటుకుందామన్నారు.

## రాజంపేట కేజీబీవీ లో దరఖాస్తులకు ఆహ్వానం

**సూర్య రాజంపేట**

రాజంపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో శనివారం విడుదల చేసిన ప్రకటన ప్రకారం, పాఠశాలలో పనిచేయుటకు ఇద్దరు వంట మనుషుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పాఠశాల ప్రత్యేక అధికారి శ్రీవాణి తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణతతో పాటు వంట చేసే అనుభవం ఉన్న అభ్యర్థులు ఈ పోస్టులకు అర్హులని పేర్కొన్నారు. ప్రత్యేకించి రాజంపేట మండలానికి చెందిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడించారు. సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు. అభ్యర్థులు సమయానికి హాజరై తమ దరఖాస్తులను అందజేయవలెనని కోరారు.

# పేద విద్యార్థులకు సహకారం అందించండి

## -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ్ రెడ్డి

**సూర్య బోధన్ రూరల్**

పేద విద్యార్థులకు సహకారం అందించి వారి ఉన్నత చదువులకు బాటలు వేయాలని బోధన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ్ రెడ్డి సూచించారు. శనివారం బోధన్ మండలం ఎరాజ్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆయన నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు సహకారం అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. పేద విద్యార్థులకు ఎలాంటి అవసరాలు ఉన్న తమకు



తెలియపరచాలని పేర్కొన్నారు. తక్షణమే వారికి సహకారం అందించి ఆదుకుంటామని అన్నారు. ఆర్థికంగా ఎదిగిన ప్రతి ఒక్కరూ పేద విద్యార్థులకు సహకారం అందించినట్లయితే మంచి ఉన్నతమైన స్థానాలలోకి వచ్చినప్పుడు వారికి కూడా సేవ దృక్పథం అలవర్చుకుంటారన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టినట్లయితే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య,ఏఎంసీ వైస్ చైర్మన్ నడిపి వసంత్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి,మాజీ ఎంపీటీసీ వెంకటేశం గుప్తా,న్యాయవాది గంగారెడ్డి,పాషా బాయ్,రామ్ చంధర్,నరేందర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రత్యేకంగా ఐకెపి రుణాలు

**సూర్య కమ్మర్ పల్లి**



నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు మంజూరైన మహిళా సంఘ సభ్యురాలికి లబ్ధిదారులకి రూపాయలు 50 వేల నుంచి లక్ష వరకు ప్రత్యేక రుణం మంజూరు చేయడం జరుగుతుందని దీనిని నిర్ణీత వాయిదాల్లో కచ్చితంగా తిరిగి చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. బ్యాంకు లింకేజీ, సామాజిక పెట్టుబడినిధి మరియు స్త్రీనిధి కింద లభ్యతను బట్టి రుణం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇంతవరకు అత్యధికంగా 116 మంది లబ్ధిదారులకు ఇట్టి రుణాలు అందజేయడం జరిగిందని అన్నారు. ఇంకా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులు రుణం అవసరమైతే వెంటనే స్థానిక గ్రామ సమాఖ్య పాలకవర్గమును గాని ఐకెపి సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు కమల కార్యదర్శి వాసవి కోశాధికారి రోజా రాణి, ఉపాధ్యక్షురాలు లక్ష్మి, సహాయ కార్యదర్శి మౌనిక, ఐకెపి సిబ్బంది వర్గం శ్రీనివాస్ నవీన్ కుమార్ భాగ్యలక్ష్మి పీరియ ధనలక్ష్మి అనసూయ సత్తెమ్మ 29 గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పరుమల్ల తాండలో ఒక్కరికి డెంగ్యూ

### -తండాలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పరుమల్ల తాండలో ఒకరికి డెంగ్యూ రావడంతో తాండలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసినట్టు వైద్యాధికారి రాంబాయి తెలిపారు. ఆమె శనివారం ఎంపిఓ మలహరితో తో కలిసి పరుమల్ల తాండను సందర్శించారు. డెంగ్యూ వచ్చిన అమ్మాయిని లింగంపేట్ కు తరలించి ఆరోగ్య కేంద్రంలో చికిత్సలు నిర్వహించారు .పరుమల్ల తండాలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి తాండ వాసులకు చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎంపీవో మలహరి మాట్లాడుతు ఎలాంటి వ్యాధులు బారిన పడకుండా ఇంటి పరిసరాలు శుభ్రం చేసుకోవాలని తాండ వాసులకు సూచించారు. ఇంటి పరిసరాలు చుట్టు నిల్వ నీరు ఉండకుండా పరిసరాలు శుభ్రంగా పెట్టుకో వాలని పేర్కొన్నారు. వైద్య సిబ్బందితో కలసి ఇంటింటికి తిరుగుతు తాండ వాసులకు అవగాహన కల్పిస్తు ఇంటి పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో తాండ పంచాయతీ కార్యదర్శి రాజ్యలక్ష్మి,ఆరోగ్య సిబ్బంది ఫరీదా, యాదగిరి, రాధిక,ఆశా కార్యకర్తలకు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**సూర్య,లింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని లింగంపేట ఎంపీడీవో నరేష్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచించారు. ఆయన శనివారం లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ రాంపల్లి, పోతాయిపల్లి, లింగంపేట్ గ్రామాల్లో నిర్మాణం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ లబ్ధిదారులు ఉన్నారు.

## నియామకం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కోర్టుకు ప్రభుత్వం నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో నంబర్ 434 ను న్యాయశాఖ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. కామారెడ్డి పట్టణానికి చెందిన కే శ్యామ్ గోపాల్ రావు 1994 న్యాయవాదిగా సివిల్ క్రిమినల్ కేసులను వాదిస్తూ ఇక్కడ పనిచేస్తున్నారు మృతితో పాటు పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ వస్తున్నారు గతంలో ఆయన జిల్లా అదనపు కోర్టు పీపీగా భారసోసియేషన్ అధ్యక్షునిగా లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా పనిచేసిన అనుభవం ఉంది అలాగే ఇప్పటివరకు 80 సార్లు ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం జరిగిందని తన మానవత్వాన్ని చాటుకున్నారని తెలిపారు జిల్లా ఆవిర్భావం అనంతరం జిల్లా కోర్టుకు మొదటిసారిగా జిపి పోస్టులు కేటాయించడం గమన హారం శ్యామ్ గోపాల్ రావు నియామకం పట్ల కామారెడ్డి బార అసోసియేషన్ న్యాయవాదులు అభినందనలు తెలిపారు తన నియమాగం పట్ల శ్యామగోపాల్ ఆనందం వ్యక్తం చేశారు మనకు ఈ పోస్టు రావడానికి కారణమైన సీనియర్ న్యాయవాదులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామ పంచాయతీ చొరవతో సమస్య పరిష్కారం

**సూర్య మోర్తాడ్**



మండల కేంద్రం లోని విద్యుత్ సబ్‌స్టేషన్ దగ్గర ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద వర్షపు నీటిని తొలగించేందుకు స్థానిక గ్రామ పంచాయతీ సిబ్బంది చొరవ చూపారు. రోడ్డు దిగువన ఉండడంతో చిన్న వర్షం కురిసిన కూడా వర్షపు నీరు బ్రిడ్జి కింద నిలిచిపోతుంది. దీంతో వాహనాల రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వర్షం నీరు వెంటనే వెళ్లేందుకుగాను మొండి వాగు వరకు మురుగునీటి కాలువలను నిర్మించినప్పటికిని పెరిగిన పూడిక కారణంగా నీరు బ్రిడ్జి కింద నిలిచిపోతుంది. దీనిని పరిశీలించిన గ్రామపంచాయతీ సిబ్బంది ప్రొక్లైన్ సహాయంతో పూడికను తొలగించారు. రోడ్డుకు రెండు వైపులా ఉన్న పిచ్చి మొక్కలను చెట్లను తొలగించి శుభ్రం చేశారు. దీంతో ఆ పరిసరాలన్నీ పరిశుభ్రంగా మారిపోయాయి. రోడ్డు పరిసరాలన్నీ మొండి వాగు వరకు నిర్మించిన మురుగునీటి కాలువలోని పూడికను తొలగిస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం ఏర్పడుతుంది. గ్రామపంచాయతీ చొరవ తీసుకొని పనులు చేయడం పట్ల పలువురు అభినందిస్తున్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పూర్తి సహకారం ఉంటుంది

**సూర్య- బిక్కనూర్**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోలీసులకు పూర్తి సహకారం ఉంటుందని, ఎన్నిక లు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అన్ని పార్టీలు కృషి చేయాలని టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పి రాజేష్ చంద్రను ఇంద్రకరణ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులున్నారు

## కాలభైరవ స్వామి ఆశీస్సులు ఉండాలి

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రజలపై కాలభైరవుని ఆశీస్సులు ఉండాలని, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. శనివారం రామారెడ్డి మండలంలోని ఇసన్నపల్లిలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాలభైరవ స్వామి ఆలయంలో స్వామివారిని టిపిసిసి ప్రధాన కార్యదర్శి నీరజ షట్కర్ తో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తో పాటు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని విత్తన దుకాణాలను,ఫర్టిలైజర్ షాపులను శనివారం వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి స్టాక్ రిజిస్టర్ తప్పనిసరిగా ప్రతిరోజు సరిచూసుకోవాలని పేర్కొన్నారు. రైతులు తమ వద్ద కొనుగోలు చేసిన వాటికి రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని అలాగే స్టాక్ బోర్డ్ ఏర్పాటు చేయాలని షాప్ యజమానులకు సూచించారు. రైతులకు ఎరువులను ఈపీఎఫ్ మెషిన్ తో ఇవ్వాలని తెలిపారు. వీరి వెంట ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు,రైతులు ఉన్నారు.

## జాతీయ స్థాయిలో మెరిసిన వాసవి విద్యార్థి

**సూర్య- బాన్సువాడ రూరల్**




ఒలం ప్యాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో బాన్సువాడ పట్టణంలోని వాసవి విద్యార్థి మెరిశారు. ఒలం ప్యాడ్ నిర్వహించిన పోటీల్లో తృతీయ బహుమతిని సాధించారు. హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో బహుమతి సాధించిన ఏడో తరగతి విద్యార్థి ని శ్రీ పాద వల్లభని పలువురు అభినందనలతో ముంచేస్తారు. వాసవి హై స్కూల్ కరస్పాండెంట్, పాఠశాల సిబ్బంది ప్రసశించారు.

## ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగుర వేయాలి

**సూర్య,లింగంపేట్**



ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నెల్లూరు గంగారం మాదిగ జాతికి పిలుపునిచ్చారు. శనివారం లింగంపేట్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎమ్మార్పీఎస్ 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జులై 7 న ఎమ్మార్పీ ఆవిర్భావ దినోత్సవం ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహిస్తూ జండా ఎగరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీ ఉపాధ్యక్షుడు పోచయ్య,ప్రధాన కార్యదర్శి సాయిలు,యువత అధ్యక్షుడు అల్లూరి, జిల్లా నాయకులు దేవుని భూపతి, లెగ్గిల రాజు,కిష్టయ్య,యామని లక్ష్మయ్య, సురేష్, ప్రకాష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట కేజీబీవీ లో దరఖాస్తులకు ఆహ్వానం

**సూర్య రాజంపేట**

రాజంపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో శనివారం విడుదల చేసిన ప్రకటన ప్రకారం, పాఠశాలలో పనిచేయుటకు ఇద్దరు వంట మనుషుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరించనున్నట్టు పాఠశాల ప్రత్యేక అధికారి శ్రీవాణి తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణతతో పాటు వంట చేసే అనుభవం ఉన్న అభ్యర్థులు ఈ పోస్టులకు అర్హులని పేర్కొన్నారు. ప్రత్యేకించి రాజంపేట మండలానికి చెందిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడించారు. సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు. అభ్యర్థులు సమయానికి హాజరై తమ దరఖాస్తులను అందజేయవలెనని కోరారు.

# బ్రాహ్మణ సంక్షేమ సంగం ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పి. వి. నర్సింహారావు కు నివాళులు

**సూర్య ఇందూర్**

తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంగం ఆధ్వర్యంలో శనివారం స్వర్గీయ భారత మాజీ ప్రధాని "భారత రత్న"పీవీ నరసిoహ రావు గారి104వ జయంతి సందర్భంగా నిజామాబాదు నగరం లోని బోర్గం పి చౌరస్తా లో గల పీవీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిడం జరిగినది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథి గా నిజామాబాదు నూడా చైర్మన్ కేశ వేణు . మరియు ఓలంపిక్ సంగం జిల్లా అధ్యక్షులు మాజీ నూడా చైర్మన్ ఈగ సంజీవ్ రెడ్డి .బ్రాహ్మణ సంగం అధ్యక్షులు శశికాoత్ కులకర్ణి. గౌరవ అధ్యక్షులు కంజర్కర్ భూప తిరావు.ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు.




ఉపాధ్యక్షులు కోళవి విజయకుమార్. కోశాధికారి మిలింద్ . సంయుక్త కార్యదర్శి. నాలం రమేష్. పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి డం జరిగినది నూడా చైర్మన్ కేశ వేణు .మరియు ఓలంపిక్ సంగం జిల్లా అధ్యక్షులు ఈగ సంజీవ్ రెడ్డి మాట్లాడుతు మన తెలంగాణ ముద్దు బిడ్డ బహు భాషా కోవిధుడు ఆర్థిక సంస్కారణాలను ప్రవేశ పెట్టిన మహనీయుడు అని వారిని మనం అందరం ఎల్లవేళల గుర్తుంచుకొని వారి అడుగు జాడల్లో నడవాలని కొనియా డారు సంగం అధ్యక్షులు శశికాంత్ కులకర్ణి మాట్లాడుతూ బ్రాహ్మణ ముద్దు బిడ్డ అపర చాణక్యుడు మన పీవీ నరసింహ రావు అని వారికి "భారత రత్న" తో గతం లోనే కేంద్ర ప్రభుత్వం సత్కారించడం మా బ్రాహ్మణ జాతికి గర్వ కారణమని కొనియాడారు ఈకార్యక్రమంలో సంగం మాజీ అధ్యక్షులు కిరణ్ దేశ్ ముఖ్. పుల్కల్ రమేష్. లక్ష్మి నారాయణ భరద్వాజ్. జయంత్ రావు. మల్లికార్జున్. లక్ష్మీకాంత్. పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందిస్తాం

### - మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్

**సూర్య దోమకొండ**



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని దోమకొండ మాజీ జడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల్ గౌడ్ v అన్నారు. దోమకొండ మండల కేంద్రంలో శనివారం నాడు ఇందిరమ్మ ఇండ్ల ముగ్గులను పోశా రు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులైన దుంపటి రాధిక కు మంజూరైన ప్రొసిడింగ్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అర్హులైన వారందరికీ దశలవారీగా ఇండ్లను మంజూరు చేయిస్తామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ చెప్పినట్లు తిరుమ ల్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు సీతారం మధు. అబ్రబోయిన స్వామి. గోపాల్ రెడ్డి శమీ. రాజేందర్. రమేష్. బాలరాజు. పంచాయతీ కార్యదర్శి యాదగిరి లు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

### - యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

**సూర్య- బిక్కనూర్**



విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ విద్యార్థులకు సూచించారు. శనివా రం మండలంలోని బాగిర్తిపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కు ఆయన నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ గంగయ్యగారి నర్సింలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు వడ్ల స్వామి, మండల నాయకులు నాగర్తి రాంరెడ్డి, సామ రాకేష్ రెడ్డి, క్రాంతి కుమార్ రెడ్డి, బాబు, సోహెల్, అజయ్, ప్రవీణ్, పార్టీ సీనియర్ నాయకులు హనుమయ్య, కిష్టయ్య, సుధాకర్, రమేష్, నరేష్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు

## నేడు ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలి

**సూర్య- బిక్కనూర్**



నేడు మండల కేంద్రంతో పాటు మండలంలోని సిద్ధిరామేశ్వర నగర్, గుర్జాగుంట, ర్యాగట్లపల్లి గ్రామాలలో తన సొంత నిధుల తో నిర్మించిన వివిధ కుల సంఘాల భవనాలను ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రారంభిస్తారని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పర్యటనను మండల బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా కుల సంఘాల సభ్యులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు

## పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

### -మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

**సూర్య- బిక్కనూర్**



బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ చెప్పారు. శనివారం మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు దుర్గా రెడ్డి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. ఇటీవల దుర్గా రెడ్డి తండ్రి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని ఆయనను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులకు కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట పార్టీ మండల ఇన్చార్జ్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్, మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, సొసైటీ చైర్మన్లు ఏనుగు వెంకట్ రెడ్డి, వల కొండ వెంకట్ రెడ్డి, నాగర్తి బూమ్ రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ నర్సారెడ్డి, ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ అందె మహేందర్ రెడ్డి, పెద్ద మల్లారెడ్డి మాజీ ఎంపీటీసీ కోడూరి సాయ గౌడ్, పార్టీ అధ్యక్షుడు రాజయ్య నాయకులు ఉన్నారు.

## విద్యార్థులకు సర్టిఫికెట్ల జారీలో జాప్యం చేయవద్దు

**సూర్య- బిక్కనూర్**




విద్యార్థులకు సర్టిఫికెట్ల జారీలో జాప్యం చేయవద్దని టీజీవిపి జిల్లా అధ్యక్షుడు గంధం సంజయ్ ఎమ్మార్వో ను కోరారు. శనివారం విద్యార్థులకు సంబంధించిన కుల, ఆదాయ, నివాస సర్టిఫికెట్ల జారీలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విషయం తెలుసుకుని, ఎమ్మార్వో కార్యాలయం ముందు నాయకులు ఆందోళన నిర్వహించి వెంటనే సర్టిఫికెట్లను జారీ చేయాలని వినతి పత్రం సమర్పించారు. సర్టిఫికెట్ల జారీ చేయకపోతే విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఎమ్మార్వో సునీతకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీజీవిపి నియోజకవర్గ ఇన్చార్జ్ సమీర్, నాయకులు యోగేష్,నరేందర్ ఉన్నారు

## మంత్రి గడ్డం వివేక్ ను కలిసిన మాజీ జడ్పీ చైర్మన్

**ఆర్మూర్ ప్రతినిధి సూర్య.**



రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గంటా సదానందం శనివారం హైదరాబాద్ లో కలి శారు. ఇటీవలే రాష్ట్ర గనులు కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రిగా ప్రమా ణస్వీకారం చేసిన గడ్డం వివేక్ వెంకట స్వామి అని నిజామాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గంట సదానందం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. శుభాకాంక్షలు తెలియజేశారు. గడ్డం వివేక్ తండ్రి వెంకటస్వామి తో పనిచేసిన సందర్భాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా అనుకున్న లక్ష్యాలను ఛేదించి మరిన్ని ఉన్నతమైన పదవులను అలంకరించాలని గంట సదానందం ఆకాంక్షించారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత

**సూర్య నిజాంసాగర్**



మండల కేంద్రంలోని బంజ పల్లి లొ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను గ్రామ పంచాయతీ కార్యదర్శి భీం రావు లబ్ధిదారులకు అంద జేశారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా చేసి త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల నిర్మాణ పనులను నాణ్యతగా చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గాండ్ల రమేష్, ధీర్ బాయ్ జమీల్, మౌలాజి, రాజు లతోపాటు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ నుంచి రామప్పకు టూర్ ప్యాకేజీ

**సూర్య -బాన్సువాడరూరల్.**

బాన్సువాడ నుంచి వరంగల్ జిల్లాలోని రామప్ప, లక్నవరం, భద్రకాళి గుడి ప్యాకేజీ టూర్ సదుపాయం కల్పించినట్లు బాన్సువాడ డిపో మేనేజర్ సరితా దేవి తెలిపారు. ఈనెల 6న డీలక్స్ బస్సు ఉదయం 6 గంటలకు బయలుదేరి పాలంపేట లోని రామప్ప శివుని (రామలింగేశ్వరుని) దర్శనం తర్వాత లక్నవరం సస్పెన్షన్ బ్రిడ్జి/లేక్ వ్యూ తర్వాత భద్రకాళి అమ్మవారి దర్శనం చేసుకొని రాత్రి 11 గంటలకు బాన్సువాడకు చేరుకుంటుందన్నారు. టికెట్ ధర పెద్దలకు రూ. 1500, పిల్లలకు రూ. 750 ఆన్లైన్ లో బుక్ చేసుకోవాలని తెలిపారు. (సర్వీసు నెంబర్: 96668 ) బాన్సువాడ - లక్నవరం అనే రూట్ లో బుక్ చేసుకోవాలని సూచించారు. లేనిపక్షంలో టికెట్స్ బుకింగ్ గోపి కృష్ణ, నెంబర్9063408477కుసంప్రదించాలన్నారు.

## గుండెపోటుతో ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

**సూర్య వేల్పూర్**



అంక్సాపూర్ గ్రామానికి చెందిన గుండేటి నవీన్ గుండెపోటుతో శనివారం మరణించారు. ఉదయం గుండెకి నవీన్ కు గుండెపోటు రావడంతో నవీన్ ను ఆసుపత్రికి తరలించే తరుణంలో మార్గమధ్యంలో మరణించాడు. ఆయన అంక్సాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం లో ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. అందరితో కలివిడిగా సోమ్యుడిగా పేరు తెచ్చుకున్న నవీన్ మరణం అందరిని కలిసి వేసింది. నవీన్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి మరణించడంతో వారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన మరణం పట్ల చాలామంది కన్నీటిపర్వంతమయ్యారు

## క్రీడల్లో గెలుపు,ఓటములు సహజం

**సూర్య,భీమ్‌గల్**



క్రీడల్లో గెలుపు,ఓటములు సహజమని,పట్టుదలతో గెలుపు కోసం ప్రయత్నించాలని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు.మండల కేంద్రంలో సి.ఎం క్రికెట్ కప్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని యువకులు క్రీడలను నిత్యకృత్యం చేసుకోవాలని ఆయన కోరారు.అనంతరం విజేత బాబాపూర్,రన్నరప్ భీమ్‌గల్ జట్లకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కన్నె సురేందర్,జేజే నర్సయ్య, మల్లెల లక్ష్మణ్ ,వకమహేష్, సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరువులో పడి పశువుల కాపరి మృతి

### - మృతదేహం కోసం గాలింపు

**సూర్య మాక్లూర్**



చెరువులో పడి పశువుల కాపరి గల్లంతు అయిన ఘటన చోటుచేసుకుంది.ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం ఆలూరు మండలం గుత్ప గ్రామానికి చెందిన మారిపెల్లి పెద్ద బాబాన్న (60) పశువుల కాపరి గ్రామంలో గల జంగిడి బర్లను భార్యాభర్తలు ఇద్దరు కలిసి కాపర్లుగా పని చేస్తారు. రోజు మాదిరిగానే బార్లను చెరువులోకి దింపగ చాలా సేపుగా బార్లు బయటికి రాకపోగా బాబాన్న భార్య గంగామనీ కీ బట్టలు,సెల్ ఫోన్ ఇచ్చి చెరువులో దిగగా కొంచం దూరం వెళ్లగానే కనిపించలేదు.భర్త కనిపించగపోగా కుటుంబ సభ్యులకు తెలపగా వారు వచ్చి పోలీసులకు సమాచారం ఇవ్వగా, పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని జాలరి వాళ్లతో గాలింపు చేపట్టగా మృతుని ఆచూకీ లభించలేదు. భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.